నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 17 నవంబర్ 2023 : పేజీలు 11

## బయనపల్లి పంచాయతీని పరిశీలించిన కేంద్రం బృందం



**చెన్నూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ శిక్షణ అధికారుల బృందం మండలంలోని బయనపల్లి పంచాయతీని గురువారం పరిశీలించింది. అనంతరం గ్రామ పంచాయతీ పనితీరు,మౌలిక సదుపాయాలు, పరిపాలన, వసతులు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ,సంక్షేమ పథకాల అమలు,సచివాలయ సిబ్బంది పనితీరు వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఈఓపిఆర్డీ సురేష్ బాబు ను అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న వ్యర్థాల నిర్వహణ తడి,పొడి చెత్త సేకరణ,వర్మీ కంపోస్టు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు,

మిగతా 2లో

## అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న వైకాపా ప్రభుత్వం

### -బీటెక్ రవి అక్రమ అరెస్టును ఖండించిన తెదేపా నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు ఏమాత్రం అమలుకు నోచుకోక వైకాపా ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కేవలం తెదేపా నాయకుల అణచివేత లక్ష్యంగా అధికారులను ప్రేరేపిస్తున్నారని జిల్లా తెదేపా నాయకులు ప్రభుత్వ మరియు పోలీసుల తీరుపై ధ్వజమెత్తారు. గురువారం పులివెందుల పట్టణపరిధిలోని తెదేపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి విలేకరుల సమావేశంలో వైకాపా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి తెదేపా నాయకులపై అక్రమ అరెస్టులకు పాల్పడడం దారుణమని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పులివెందుల్లో బీటెక్ రవి ప్రజల్లో ఉంటే ఎన్నికల నిర్వహించే ధైర్యం నిత్యం ప్రజల్లో ఉన్నటువంటి నాయకులను అక్రమ అరెస్టు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం ఏది చెబితే దానికి వంత పాడుతూ అధికారులు అదే చందాన సరైన కారణాలు కూడా చూపకుండా అరెస్టులు చేస్తున్నారని, పది నెలల కిందట జరిగినటువంటి విషయానికి సంబంధించి నిత్యం ప్రజల్లో ఉంటున్నటువంటి బీటెక్ రవి అందుబాటులో లేకపోవడం కారణంగానే అరెస్ట్ చేయలేదంటూ పోలీసులు పేర్కొనడం విడ్డూరమని, అదేవిధంగా రాష్ట్ర రాష్ట్రంలో రాష్ట్రస్థాయి బిజెపి అధికారైనటువంటి సిఐడి ధనుంజయ్ కేవలం

మిగతా 2లో

## ముసాయిదా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు కృషి

### - కలెక్టర్ గిరీష పిఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. గురువారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్ల నమోదు, అనామలిస్ ఓటర్ల పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి ఫారం-6 పెండింగ్ 25శాతం, ఫారం-7 పెండింగ్ 15 శాతం, ఫారం-8 పెండింగ్ 10 శాతం ఉందన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారులు, తహసిల్దారులకు తగుఆదేశాలు జారీ చేశామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందన్నారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతిచెందిన, మారిపోయిన, డబుల్ ఎంట్రీ ఓట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభ్యర్థనలు అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మీడియాలో వచ్చే వార్తలపై కూడా దృష్టి సారించి వాస్తవాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించడానికి ఒక చెక్‌లిస్టు పెట్టుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై

మిగతా 2లో

## ప్రయాణికులకు నరకం చూపిస్తున్న వేంపల్లె-రాయచోటి రోడ్డు

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వేంపల్లె-రాయచోటి రోడ్డు వాహనఛోదకులకు, ప్రయాణికులకు నరకం చూపిస్తోందని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వేంపల్లె - రాయచోటి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర

మిగతా 2లో



## హామీలన్నీ అమలు చేసిన సిఎం జగన్

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మానిఫెస్టోలో హామీలన్ని అమలుచేసిన ఘనత సిఎం జగన్ దే అని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గురువారం పాల్గొని అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అభివృద్ధి, ఏ పథకం ద్వారా ఎంత లబ్ధిచేకురింది క్లుప్తంగా వివరించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ 3రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, గోపవరం పంచాయతీ సర్పంచ్ గద్దె మోష, ఉపసర్పంచ్ రామాదేవి ఉప మండలాధ్యక్షుడు ఆసం దస్తగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, ఎంపిటీసి వసుందర, ప్రొద్దుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, వైస్సార్సీపీ నాయకుడు కొండయ్య, ఆదిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు : ఆర్టీసీ డిపో మేనేజర్



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పులివెందుల నుండి శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను అందించడం జరుగుతోందని పులివెందుల డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ పులివెందుల ఆర్టీసీ డిపో కార్తీకమాసం సందర్భంగా భక్తుల కోసం పంచాక్షేత్రదర్శిని స్పెషల్ బస్సును 4 సోమవారాలు నడుపుతున్నారు. ఈ స్పెషల్ ఎక్స్ప్రెస్ బస్సు పులివెందులలో ఉదయం 05:00 గంటలకు బయలుదేరి యాగంటి, నందవరం, మహానంది, రామేశ్వరం (ప్రొద్దుటూరు) కన్యతీర్థం చూసుకొని తిరిగి రాత్రి 8:00 గంటలకు పులివెందుల చేరుకుంటుందన్నారు. ఈ సర్వీసుల వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు న్యూ బస్టాండు ఎంక్వయిరీ నంబర్:- 7382934750,-7382867696, 7989899479, 9959225780.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం



**రామాపురం, మేజర్న్యూస్:** జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ భయా రెడ్డి గారి పల్లెలోని గ్రామ సచివాలయం వద్ద గురువారం సాయంత్రం జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఆధారంగా జగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చెందుతున్నారన్నారు సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన సంక్షేమ పథకాలను తెలిపే ప్రగతి బోర్డును వారు ఆవిష్కరించారు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంపీ మిధున్ రెడ్డిల సహకారంతో రాయచోటి గతంతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధించిందని వారన్నారు ముందుగా జెండాను ఆవిష్కరించారు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలుపరచారన్నారు గతంలో సుదీర్ఘకాలం పాలన చేసిన ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి సంక్షేమాన్ని చూడలేదని ప్రజలు పేర్కొనడం హర్షణీయమన్నారు అనంతరం గ్రామంలో అందర్నీ కలిసి ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాజీ ఎంపీపీలు జనార్దన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి సర్పంచ్ వెంకట్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఈఓపిఆర్డి ఉషారాణి సచివాలయ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే టీడీపీ-జనసేన పొత్తు



**పీలేరు మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులపై ధ్వజమెత్తారు.పీలేరులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో టీడీపీ -జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కిషోర్ కుమార్ రెడ్డి,జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, జనసేన పీలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ దినేష్, టీడీపీ నాయకులు,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,వలంటీర్లతో జగన్మోహన్ రెడ్డి పథకాలు బాగున్నాయా ప్రభుత్వం తీరుబాగుందా, మళ్ళీజగన్ రావాలి మీకు నచ్చితే ఫింగర్ పెట్టండి అంటూ వేలి ముద్రలు సేకరించడం జగన్మోహన్ రెడ్డి పిచ్చి తారాస్థాయికి చేరిందని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పరిరక్షణ కోసమే టీడీపీ జనసేన పొత్తుతో ప్రజల్లోకి వెళ్లాలని,ఇక వైసీపీ మోసపూరిత కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



చెన్నూరు, మేజర్ న్యూస్: రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంట లు సాగు చేయాలని ప్రధాన శాస్త్రవేత్త రామమూర్తి అన్నారు.మండల కేంద్రంలోని ఓబులంపల్లి రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఐసీఐఆర్ ఎంబిఎస్ఎస్ అధిపతి లో కలిసి పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడితో రైతులకు అధిక దిగుబడితో పాటు తెగుళ్ల బెడద ఉండదన్నారు.డిమాండ్ ఉన్న పంటలను సేద్యం చేయాలని సూచించారు. వరికి బదులుగా వేసుకుని ప్రత్యామ్నాయ పంటలకు ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుంది తెలియజేశారు.గ్రామంలో రెండు మూడు సీజన్లలో పండిస్తున్న వరి పంటలో లాభాల బాట లేకపోవడం తోపాటు నేల స్వభావం దెబ్బ తినడమే కాక నీటి కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు ఇతర ప్రత్యామ్నాయ పంటలైన వేరుశనగ,పెసర, మినుములు, పొద్దుతిరుగుడు, కంది,ఆయిల్పాంతో పాటు కూరగాయల పంటలు సాగుచేయాలని సూచించారు.పప్పు ధాన్యాలు నూనె పంటలు వంటివి సాగు చేయడం వలన అధిక దిగుబడిని సాధించవచ్చునని తెలియజేశారు.వరికి బదులుగా వైవిధ్యకరమైన పంటల సాగు అనే ప్రాజెక్ట్ ద్వారా రైతులకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కెవికెల ద్వారా రైతులకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే.సాయి మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శ్రీదేవి,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇందిర,రైతులు పాల్గొన్నారు.

## బయనపల్లి పంచాయతీని పరిశీలించిన కేంద్రం బృందం



**(మొదటి పేజీ తరువాయి)**ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంట పరిశీలించారు.అనంతరం మానస సరోవర్ చెరువును పరిశీలించారు.అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాన్ని,ప్రాథమిక పాఠశాలను సందర్శించి నాడు-నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు పై కేంద్రానికి నివేదిక పంపనున్నారు.ఈ పరిశీలనలో కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు రోహిత్,భరత్,బ్రిజేష్,సతీష్ వీరితో పాటు కడప డీఎల్ పిఓ మస్తాన్ వలి,బద్వేలు డిఎల్పిఓ రమణ రెడ్డి,కోఆర్డినేటర్ అధికారి సురేష్ కుమార్, మండల విస్తరణ అధికారి సురేష్ బాబు,కార్యదర్శి సుబ్రహ్మణ్యం,ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు నరకం చూపిస్తున్న వేంపల్లె-రాయచోటి రోడ్డు



**(మొదటి పేజీ తరువాయి)** ప్రభుత్వం రాయచోటి, వేంపల్లె, చాగలమర్రి రహదారిని జాతీయ రహదారి 440 గా ప్రకటించి, విస్తరణ పనులు చేపట్టింది. వేంపల్లె-రాయచోటి విస్తరణ పనులు ఫేజ్ 1 కింద, వేంపల్లె-చాగలమర్రి విస్తరణ పనులు ఫేజ్ 2 కింద చేపట్టాలని నిర్ణయించిందన్నారు. ఫేజ్ 1 కింద రాయచోటి నుంచి వేంపల్లె వరకు 53.59 కిలోమీటర్ల మేరకు 2 వరుసల జాతీయ రహదారిగా నిర్మించుటకు రూ.439.82 కోట్ల అంచనా వ్యయంతో మంజురైంది. ఎస్ఆర్కే కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు టెండర్ దక్కించుకున్నారు. రోడ్డు విస్తరణ కోసం ఉన్న పాత రోడ్డును తవ్వేశారు..22 శాతం పనిని అక్కడక్కడ పూర్తి చేశారు. 78 శాతం పనులు అలానే ఉందన్నారు. ఈలోపల కాంట్రాక్టర్ చనిపోయా రన్నారు. దీంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని తులసిరెడ్డి అన్నారు. ఈ రోడ్డు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో కొంత, రాయచోటి నియోజకవర్గంలో కొంత వస్తుందన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహన యజమా నులు, డ్రైవర్లు, ప్రయాణికులు భయపడి పోతున్నారు. గమ్యానికి చేరుతామా? లేదా అని సందేహా పడుతున్నారన్నారు. గంట ప్రయాణానికి 2 గంటలు పడుతోందన్నారు. గత ఒకటిన్నర సంవత్సరం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డును త్వరగా పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చేందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో చక్రాయపేట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్, రాష్ట్రనేత ధృవకుమార్ రెడ్డి, చక్రాయపేట అధ్యక్షుడు రామాంజనేయులురెడ్డి, నాయకులు పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, చార్లెస్, ఆరిఫుల్లా, మన్సూర్, రామకృష్ణ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, రఫీ, చెన్నకృష్ణ, రమేష్, వెంగళ్ రెడ్డి, మాస్, వినయ్ తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న వైకాపా ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేస్తేనే చేసిన వారి ఆస్తులను జప్తు చేస్తామంటూ బెదిరిస్తున్నారని, చంద్రబాబు నాయుడు పై ఎన్నో ప్రేలాపనలు చేస్తున్న కొడాలి నాని అంబటి రాంబాబు మరియు అనిల్ కుమార్ యాదవ్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, 14 కేసుల్లో చార్జి సీటు నమోదు అయినటువంటి ముఖ్యమంత్రిని మరియు వివేకానంద రెడ్డి హత్య కేసులో నియతుల పై చర్యలు తీసుకునే ధైర్యం అధికారులకు లేదని, చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్మెంట్ పేరుతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే నేటి ప్రభుత్వం అధికారులకు తెదేపా నాయకుల పై అక్రమ కేసులు బనాయించే నైపుణ్యాలను పెంపొందిస్తున్నారని, త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో రానున్నది తెదేపా ప్రభుత్వమేనని జరిగిన సంఘటనలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు తెదేపా యువ నాయకుడు రితేష్ రెడ్డి, జమ్మలమడుగు భూపేష్ రెడ్డి, బీటెక్ రవి కుమారుడు రామ్ రెడ్డి, పేర్ల పార్థసారధి రెడ్డి మరియు ఇతర తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు కృషి

**(మొదటి పేజీ తరువాయి)** అవగాహన పెంచుకోవాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రంగస్వామి, కలెక్టరేట్ ఎస్డిసి శ్రీలేఖ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రంథాలయ ఉద్యమ పితామహులుకి ఘన నివాళి

**పొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 'భాగంగా గురువారం గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు కడపజిల్లా ర చయితల సంఘం కార్యదర్శి జాంకాసుబ్రమణ్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు గ్రంథాలయాల అభివృద్ధి కి తమ అముల్యమైన సేవలను అందించారని గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరి పోసి ఉద్యమ పితామహులుగా పేరుగాంచార న్నారు. హరిసర్వోత్తమ రావు 1916 నుండి 1918 వరకు ఆయన ఆంధ్ర పత్రికకు సంపాదకులుగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైమానికదళ మాజీ ఇంజనీరు వెంకటకొండయ్య విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మధుసూదనరావు గ్రంథాల య రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రవిబాబు, రవిచంద్ర శ్రీనివాసుల రెడ్డి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన ,డ్రాయింగ్ పోటీలు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పురస్కరించుకొని పోరుమామిళ్లలోని ఓ. ఎల్. ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్. ఎం. విజయరాణి, గ్రంథాలయ అధికారి ఆఫ్రిది, జె.వి.వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీం వల్లిల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో బాలికలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు



ఈ నెల 20వ తేదీన బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థుల కోసం గ్రంధాలయంలో జానపద కథలు, దిన పత్రికలు, వార పత్రికలు, దేశ నాయకుల చరిత్రలు, ఇంకా ఎన్నో పుస్తకాలు గ్రంధాలయంలో సైతం అందుబాటులో ఉంచామన్నారు. పాఠశాల సమయము ముగిసాకా విద్యార్థులు గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. ప్రతి సెలవు దినం లోను విద్యార్థుల కోసం గ్రంధాలయాన్ని తెరచి ఉంచుతామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉత్తమ పౌరులుగ రాణించాలని వారు ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

**పీలేరు మేజర్ న్యూస్:** విభిన్న రంగాల్లో విశేష సేవలందించిన వారికి "ఏపిజె అబ్దుల్ కలాం "జీవన సాఫల్య పురస్కారాలు" ప్రధానం లో భాగంగాతిరుపతి శ్రీవేంకటేశ్వ రుని పాదాల చెంత భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించినట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ సరోజనమ్మ తెలిపారు. గురువారం ఆమె పీలేరులో మాట్లాడుతూ తిరుపతి పట్టణం, బాలాజీకాలనీలోని ఆఫీసర్స్ క్లబ్ లో బుధవారం భారతదేశ 11వ మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతిని పురస్కరించుకుని "అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ తరపున కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి నాయుడు, షేక్ ఖాదర్ బాష, గొల్లపూడి తిరుపతిరావు, గండికోట ప్రమీల, కూచిపూడి నృత్య కళాకారిణి పాలగిరి హరిత, ఆర్గానిక్ వ్యవసాయ ఆదర్శ రైతు షేక్ బోదేషావలి, ధనుష్, గణేష్, ముని గోపాలకృష్ణ, షేక్ సమీర, గాయత్రీదేవి, ఎం. సూర్యనారాయణ మూర్తి, పంతంగి రామకృష్ణ, పి. పద్మావతి భాయ్, అల్లం సత్యం, పర్స నాగవర్ధిని, కె. అమృత్ కుమార్, వి. శ్రీరామ్ కుమార్, రుద్రరాజు వెంకటరవి, కొండ సతీష్, తదితరులు పురస్కారాలను అందుకున్నారు. అబ్దుల్ కలాం పేరుతో పురస్కారాలు అందుకున్న వారు డాక్టర్ సరోజనమ్మ, దామోదర నాయుడు, కందుల నరహరి, ఆర్. వెంకటరవి, ఏనుగు అంకమ నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ లీగల్ అడ్వైజర్ శ్రీరామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధానమంత్రి ఫోటో ముద్రించాలి

### - బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వినోద్ యాదవ్ డిమాండ్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వున్న 9260 ఎండియూ వాహనాలకు డిసెంబర్ 2 తేదీలోపు ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ డిమాండ్ చేశారు.గురువారం బిజెవైయం జిల్లా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదల పాలిట వరంగా ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.కరోనా సమయం నుండి పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తూ మరో ఐదు సంవత్సరాలు పొడిగించిన నరేంద్ర మోడీకి మరియు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్న 9260 రేషన్ వాహనాలకు అందించిన రాయితీలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు.బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం,అక్రమాలపై ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.దీనిపై రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా వినతి పత్రాలు అందచేస్తామన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు స్పందించకుంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మరియు రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని




వాహనాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో డిసెంబర్ 3వ తేది నుంచి మేమే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్,జిల్లా కార్యదర్శి బాలు,బీజేవైఎం నాయకులు శ్రీనివాస్, ప్రేమ్,భాను, శివ, బాలాజీలు తదితరులు పాల్గొన్నారు.

# మానమ్మకం నువ్వేజగన్ నేమ్ బోర్డు ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలోని కూచివారిపల్లె గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో లిముఖ్యఅతిథిగా ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లి పాల్గొని మానమ్మకం నువ్వే జగన్ నేమ్ బోర్డు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మన రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా వస్తేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ అందజేయడం జరుగుతుంది అని ఆయన చెప్పడం జరిగినది.అదేవిధంగా ఈ ప్రభుత్వంలో కౌన్సిలర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కూచివారి పల్లి గ్రామానికి దాదాపుగా 24 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల రూపంలో పేద ప్రజలకు అందజేయడం జరిగినది అని ఆయన చెప్పడం జరిగినది. జగనన్న ప్రభుత్వంలో ఇంగ్లీష్ మీడియం విద్య కావచ్చు, పేద ప్రజలకు



కార్పొరేట్ వైద్యం కావచ్చు, దాదాపుగా నాలుగు లక్షల మం దికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చడం కావచ్చు ఇవన్నీ జగనన్న ప్రభుత్వంలో నెరవేర్చడం జరిగిన ది. కాబట్టి మనమంతా కలిసి మళ్ళీ జగనన్నని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ రమేష్ నాయుడు , మండల పార్టీ కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్ నాయుడు జెసిఎస్ మండల కన్వీనర్ గంగిరెడ్డి , పోలి మురళి రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దండు గోపి , జడ్పిటిసి దాసరి పెంచలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ నవీన్ శెట్టి స్థానిక ఎంపీటీసీ రమణమ్మగ మున్సిపల్ పార్టీ కన్వీనర్ కృష్ణారావు , జాకీర్ సాతపల్లి పెంచలయ్య ఉదయ్ కుమార్ రెడ్డి, రెడ్డి మాసి బాలాజీ కోదండ మరియు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థను సందర్శించిన అధికారులు

**ముద్దనూరు మేజర్ న్యూస్:** వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ ఈఈఐలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శిక్షణా కార్యక్రమంలో వాతావరణ పరిస్థితుల్లో మార్పుల ప్రభావం పై ఈఈఐ డైరెక్టర్ .డాక్టర్ యమ్. జగన్ మోహన్ రెడ్డి పలు అంశాలను వివరించినట్లు శిక్షణలో పాల్గొన్న ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.



డైరెక్టర్ డాక్టర్ యమ్. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పంట సాగు చేసే భూముల్లో విస్తారంగా పరిశ్రమలు నెలకొల్పడం తద్వారా ధ్వని కాలుష్యం, వాయు కాలుష్యం,అలాగే విష రసాయనాలు వెలువడటం వల్ల సాగు చేసిన పంటల్లో కాలుష్యంనకు గురి అవుతున్నాయని అలాగే పంటలు సాగు చేసే భూముల్లో రియల్ ఎస్టేట్ రంగం విస్తారంగా పెరిగిపోయి పెద్దపెద్ద వృక్షాలను తీసివేసి అందులో పెద్ద పెద్ద భవన నిర్మాణంలు నిర్మిస్తున్నారు అని తెలిపారు. ఈ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల కార్యక్రమములు చేపట్టి హరితహారం,వనం-మనం, నీరు-చెట్టు,గ్రామీణ ఉపాధి హామీ,వాటర్షెడ్ పథకాలు,వంటి కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ పచ్చని మొక్కలు నాటి వాతా వరణ కాలుష్యాన్ని కాపాడి పచ్చదనాన్ని పెంచి సకాలంలో వర్షాలు పడే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు అని తెలిపారు. తదనంతరం శిక్షణలో పాల్గొన్న అధికారు లకు కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరి శోధనా సంస్థ (క్రీడా) ద్వారా చేపట్టే అనేక కార్యక్రమాల గురించి క్రీడా డైరెక్టర్ డాక్టర్ వి.కె. సింగ్ వివరించారు. డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో వర్షాధారం కింద మెట్ట భూముల్లో సాగు చేసే పంటల్లో తేమ శాతాన్ని కాపాడుకునే విధానాలను మరియు తక్కువ వర్షపాతం నమోదైన సమయంలో భూమిలో తేమను సంరక్షించుకునే చర్యలను శిక్షణాధికారులకు వివరించారు. క్రీడా శాస్త్రవేత్త డాక్టర్ కే శివ శంకర్, ఈఈఐ ప్రొఫెసర్లు డాక్టర్. ప్రీతి ,డాక్టర్. వసంత, డాక్టర్ ప్రవీణ్ , సిబ్బంది వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలన దేశానికి ఆదర్శం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జె సి ఎస్ మండల కన్వీ నర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి లు పేర్కొన్నారు. గురువారం చింతకుంట 1 సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతిని ధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికీ సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కానాల జయచంద్రరెడ్డి లు మాట్లాడుతూ ఎన్నడూ వినని, చూడని విప్లవా త్మక పాలనతో సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి, సంక్షేమ ఫలాలను అందజేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపా ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపలేదని,ప్రస్తుతం సిఎం జగన్ రెడ్డి ప్రజాసంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పాలన అందిస్తున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి అనేక సంక్షేమ హామీలు చెప్పిందని, వాటి అమలుకు గాలికి వదిలేసిన విషయాన్ని గుర్తు చేశారు. ( రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు లబ్ధిపొందారని, తిరిగి జగనన్నే ముఖ్య మంత్రికావాలని కోరుకుంటున్నారని తెలిపారు.సచివాలయ పరిధిలో అభివృద్ధి పథకాల ద్వారా, దాదాపు 29.59 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చిరాకి మహబూబ్ భాష, యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీ ఖాదర్ భాష, సచివాలయ కన్వీనర్ లు,గృహసారథులు సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు వంద పడకల ఆసుపత్రి భవనం పరిశీలన

### -మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాథ్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణం నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రికి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి చొరవతో పీలేరు ప్రజల చిరకాల కల నెరవేరిందని అన్నారు. పీలేరు ఆసుపత్రి వల్ల. పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల మండలాలకు కూడా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవి రాకేష్ రెడ్డి. సర్పంచ్ జీనత్ షఫీ, మాజీ సర్పంచ్ హుమాయున్ మయన్, వార్డు మెంబర్ హబీబ్, ఉదయ్ కుమార్ భాస్కర్ రెడ్డి నరసింహారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్



**కడప సిటీ మేజర్ న్యూస్:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ గారిని గురువారం ఆహ్వాన పత్రిక ఇచ్చేందుకు కలెక్టరేట్ లో గౌరవ జిల్లా కలెక్టర్ విజయరామరాజు గారిని వైయస్అర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి గారు కలిసారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ దృష్టికి పలు విషయాలు తీసుకొచ్చారు ఆమె మాట్లాడుతూ జిల్లాలో సొంత భవనాలు లేని గ్రంథాలయాలకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. చాల సంవత్సరాలుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కు కడప నగరపాలక సంస్థ, జిల్లాలోని మునిసిపాలిటీలు మరియు జిల్లాలోని పంచాయితీ ల నుండి రావలసిన లైబ్రరీ సెస్సు వసూలుపై జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని లింగాల ఉషారాణి తెలియజేసారు.

## సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామం నందు సర్పంచ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మన రాజంపేట శాసనసభ్యులు శ్రీ మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ని రాయవరం గ్రామస్తులు పూలమాలలతో శాలవాలతో బాణా సంచాలు పేలుస్తూ ఘనస్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే నూతన సచివాలయ భవనం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సుండపల్లి మండల ఎంపీపీ, జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ, జేసీఎస్ కన్వీనర్లు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు వార్డు సభ్యులు, వైయస్సార్సీపి పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటరీలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం




**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా రాజంపేటలో టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం. ఈ సమన్వయ కమిటీ సమావేశం టిడిపి ఇన్చార్జ్ బత్యాల చంగల్ రాయుడు, జనసేన సమన్వయకర్త అత్తిగారి దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ,జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది .ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## లింగాల గ్రంధాలయ శాఖలో విద్యార్థులకు వ్యాచారచన

లింగాల మేజర్ న్యూస్:-లింగాల మండలంలోని స్థానిక లింగాలలో 56 వ గ్రంథాలయ శాఖ వార్షికోత్సవంలో భాగంగా గ్రంధాల అధికారి జయమ్మ మాట్లాడుతూ మూడవరోజు విద్యార్థులకు వ్యాసరచనపోటీలు, నిర్వహించామన్నారు.అలాగే వకృత్వం చిత్రలేఖనం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జడ్పీ హైస్కూల్ ఆవరణంలో శిక్షణ అభినయం రఘునాథ్ రెడ్డి



మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు దేశ నాయకుల గురించి ఆయన విద్యార్థులకు వివరించామన్నారు. అలాగే విద్యార్థులకు పరీక్షల నిర్వహించి దీనికి విజిటర్స్ గా గురువారం హెచ్ఎం సాతుపాటి ప్రసాద్, మరియు ఇన్చార్జి హెచ్ఎం లక్ష్మీ, మరియు ఉపాధ్యాయులు ఈశ్వరి, సురేష్, పాల్గొన్నారు.

# బడుగుల అభివృద్ధే ధ్యేయం





**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పేదల పక్షపాతి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య కాలనీ వాసులు దాదాపు 600 మంది బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పుకున్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్య కుమార్ సుందరయ్య నగర్ వాసులకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ సుందరయ్య కాలనీ వాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని, ప్రత్యేకించి ప్రొద్దుటూరులో వైసీపీ నాయకుల ఆగడాలు పెరిగిపోయాయని, సంచార జాతుల ప్రజల భూములు కూడా ఆక్రమించడం క్షమించరాదని నేరమని ఆయన అన్నారు. బిజెపి అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని, సమాజంలో పేదరికం వలన వలస జీవుల స్థితిగతుల్లో మార్పు రావటం లేదని అందుకు పేదరికమే ముఖ్య కారణమని, పేదరికాన్ని జాతి వివక్షను ఎదుర్కొన్న ప్రధాని మోదీ, దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల గృహాలు పేదలకు మంజూరు చేశారని, అలాగే సంచార జాతులకు చట్టబద్ధత కల్పించి నీతి ఆయోగ్ ద్వారా సర్వే నిర్వహించి రాష్ట్రాల వారీగా ఆ జాతుల గుర్తింపు ప్రభుత్వ పథకాల అమలు అయ్యే విధంగా మోదీ చర్యలు తీసుకున్నారన్నారు. ఏపీకి 25 లక్షల ఇళ్లలు మంజూరవుగా ఇప్పటికీ గడచిన నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో మూడు లక్షల 50 వేల ఇల్లు మాత్రమే నిర్మించారని ఆయన అన్నారు. అసైన్డ్ భూములను దోచుకుంటున్న వైసీపీ పెద్దలకు పేదల ఇల్లు పట్టవా! పేదల జీవితాల్లో మార్పు రావాలి అంటే దేశ ప్రగతికి బాటలు వేయాలన్న అందుకు జాతీయ స్థాయిలో బిజెపి మరో మారు జెండా ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు. సంచార జాతులు, ఉప సంచార జాతుల అభ్యున్నతి కొరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కమిషన్ తెచ్చారని, దేశ వ్యాప్తంగా కుల గణన చేసి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఉన్నత విద్య అభ్యసించే వారికి ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా మోదీ 9 సంవత్సరాలలో 4 కోట్ల ఇళ్లు నిర్మించారని, రాష్ట్రంలో మాత్రం మోదీ ఇచ్చిన ఇళ్లు ఎక్కడ నిర్మించారని ప్రశ్నించారు. పేదలకు ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం కూడా స్వాహా చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆర్ గోపి శ్రీనివాస్, సంచార జాతుల రాష్ట్ర కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్, మహిళా మోర్చా ట్రెజరర్ సివి జయలక్ష్మి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ప్రభు కుమార్, ప్రొద్దుటూరు మండలం అధ్యక్షులు కొర్రపాటి కంబగిరి, రాజుపాలెం మండలాధ్యక్షుడు గోపు లక్ష్మీనరసింహులు, సంచార జాతి నివాసుల ఇన్చార్జ్ రమణ, వీధి ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బలిజపల్లె గ్రామదేవత సపలమ్మను దర్శించుకున్న సుగవాసి ప్రసాద్



**రాయచోటి, మేజర్ న్యూస్:** గురువారం సాయంత్రం రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండల కేంద్రంలోని లిబలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామదేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టీడీప నాయకులు శంకర, మలిరెడ్డి, సిద్దయ్య, జనార్ధన, నరసింహులు, బాలాజీ, శివ, నాగభూషణ, వెంకటరమణ, కరుణాకర్ వేణుగోపాల్, లక్ష్మిరెడ్డి,నాగరాజ, జయన్న, ఉత్తన్న, వెంకటస్వామి,కృష్ణారెడ్డి, వేణు, శ్రీనివాసులు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ మల్లికార్జున, తోహిద్ ఖాన్, తాజుద్దీన్ ఖాన్.సైఫులా ఖాన్.తంజీర్ ఖాన్.షాబుద్దీన్ ఖాన్.వాజీద్ ఖాన్,బడిశెట్టి రవి,చెన్నక్రిష్ణ నాయుడు,ముని పాల్గొన్నారు.

## రాజంపేట మున్సిపాలిటీలో “భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు “భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ప్రాజావేదిక” కార్యక్రమాల్ని గురువారం నాడు రాజంపేట పట్టణంలోని ఈడిగ పాలెం 2వ వార్డు బూత్ నెంబర్ - 142 లో బూత్ కన్వీనర్ చేరి బాలాజీ నిర్వహించిగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొని రాజంపేట పట్టణం ఈడిగపాలెం 2వ వార్డులో ప్రజలకు, మహిళలకు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు ప్రతి ఇంటికివెళ్లి కరపత్రం, వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్‌చేసిన పత్రాన్ని అందజేసి వివరిం చారు. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాది కి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలులిమహాశక్తి పథకం కింద 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలులి దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణంలి బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్‌లి పూర్ టు రిచ్ ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులను చేస్తాం అంటూ ప్రజలకు వివరించారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ పై ప్రతి ఇంటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చే పై పథకాలన్నీ అర్హులైన వారు ఆ రిజిస్ట్రేషన్ కార్డు ద్వారా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, ఎస్సీ సెల్ స్టేట్ ఆర్గనైజర్ సెక్రెటరీ మందా శ్రీనివాసులు, పట్టణ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, బూత్ కన్వీనర్లు వడ్ల అంజిబాబు ఆచారి, యస్ కే కరీం, మల్లూరు భరత్, ఎన్టీఆర్ కేశవ, మైనార్టీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండెం కరిముళ్ళ, మస్తాన్, గల్లా శీను, జయరాం రెడ్డి, శింగనమల నాగార్జున, గొంటి సుబ్రహ్మణ్యం, నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.





## లింగాల మండల ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన పోచమిరెడ్డి కళ్యాణి

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలమునకు ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన పోచమ్మ రెడ్డి,కళ్యాణి, గురువారం స్థానిక లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. మండలం పట్ల సరైన వసతులను ఏర్పాటు చేస్తూ ప్రతి ఒక్కరికి కూడా అందుబాటులో ఉంటానని ,మండల అభివృద్ధి ధ్యేయంగా ముందడుగు వేస్తానని పేర్కొన్నారు. మండలంలో ప్రతి ఒక్కరూ కూడా ఆమె యొక్క శ్రమను, కృషి ని గుర్తించి ఈ బాధ్యతలను ఇచ్చారని ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాడు రమాదేవి, ఎంపీడీవో, సురేంద్రనాథ్, ఎంపీటీసీలు, మరియు పార్టీ కన్వీనర్లు, మండల నాయకులు మల్లికార్జున్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,రమేష్ రెడ్డి, పాల్గొన్నారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం కొనసాగాలంటే వైయస్ జగనే రావాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ చైర్పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధి లోని నాగలకట్ట 5,6 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్ కాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గత నాలు గున్నరలుగా పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాల రూపంలోనేరుగాలబ్ధిదారులఖాతాలో నగ దుద్యమా చేస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నారని అన్నారు. టిడిపి జమానాలో ప్రజలకు ఏం చేశారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు ఇలాఉందోప్రజలకువివరించారు. సంక్షేమ పథ కాల లబ్ధికి సంబంధి ంచిన బుక్ లెట్ ను ప్రజలకు అందజేశారు. అనంతరంనాగుల కట్ట సర్కిల్ నందు వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారుచైర్పర్సన్ వేల్పు ల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రా మిరెడ్డి, వార్డుకౌన్సిలర్లు కుండా సావిత్రి, కుండా వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ సింగరయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్ మార్బుల్ శీను, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులుదూదేకుల పెద్ద కుల యప్ప, సీనియర్ నాయకులురిషికేశ్వర్‌రెడ్డి,వేణుయాదవ్,సచి వాల యఉద్యోగులు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని 17 వ వార్డు లో గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం హాజరైన జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వల్లనే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి,వైస్ చైర్మన్ వర్ర చంద్రకళ,మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, కౌన్సిలర్ ఏరికల రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ నాయకులకు ఘనంగా నివాళులు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ నాయ కులకు ఘనంగా నివాళులర్పించారు.గురువారం దువ్వూరు గ్రంథాలయం నందుగ్రంథాలయఉద్యమనాయకులు ఎస్సార్ రంగనాథన్, మరియు గాడిచర్ల హరిసవోత్తమరావుల చిత్రపటలకు పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాగ్రంథాలయఅధికారికే శ్రీనివాసరావు ఉద్యమ నాయకుల గురించి క్లుప్తంగా వివరించారు.విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోండి

### కడప జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానికవేములశాఖగ్రంథాలయం వేముల ఆధ్వర్యం లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం వేముల లోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో జరిగినటువంటి గ్రంథాలయ వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా వైఎస్సార్ కడప జిల్లా గ్రంధాలయ చైర్పర్సన్ లింగాల ఉషారాణి హాజరు అయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే గ్రంథాలయలను ఉపయోగించుకోవాలని ,గ్రంథా లయంలో ఉండే పుస్తకాలను చదవడం వలన గొప్ప ప్రయోజకులు అవుతారని తెలిపారు. అలాగే ఎంతోమంది త్యాగదనుల ఉద్యమం కారణంగానే ఈరోజు గ్రంథాలయాలు ఏర్పాటు కావడం జరిగిందని వారిలో ముఖ్యంగా గాడి చిల్లర హరి సర్వో త్తమరావు వావిలాల గోపాల కృష్ణయ్య ఎస్సార్ రంగనాథన్ మొదలగు ఉద్యమ కారుల కారణంగానే ఈరోజు గ్రంథాలయాలుఏర్పాటు అయినవి అని పేర్కొ న్నారు. పూర్వం గ్రంథాల యాలు జమీందారుల దగ్గర పెద్ద భూస్వాముల దగ్గర బ్రిటిష్ వారి కాలంలో వారి ఆస్థానంలో ఇంకా దేవాలయాల దగ్గర ఉండేవని తెలిపారు .అనంతరం వేముల ఎంపీడీవో ఏ విజయ రాఘవ రెడ్డి మాట్లాడుతూ పూర్వం తక్షశిల నలంద మొదలగు యూని వర్సిటీలో గ్రంథాల యాలు ఉండేవని వాటి ద్వారా చదువుకొని గొప్పవారు అయిన వాళ్ళు చాలా మంది ఉన్నారని తెలిపారు. వేముల తహశీల్దార్ వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ మంచి పుస్తకం మంచి నేస్తంతో సమానమని తెలిపారు. ప్రపంచంలోనే మొదటి గ్రంథాలయం అలెగ్జాంద్రి యా లో ఏర్పాటు అయిందని ఆకాలం నుండి చాలామంది కావాల్సిన పుస్తకాలను గ్రంథాలయం నుండి తెచ్చుకుని చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్నారని పేదవారు కూడా పుస్తకం కొనలేని వారు కూడా గ్రంథాల యాల ద్వారా చదువుకొని మంచి పొజిషన్లో ఉండాలని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి పుస్తక ప్రదర్శన ను మరియు కస్తూర్బా స్కూల్ విద్యార్థులు వేసిన ముగ్గుల పోటీలను జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి ప్రారంభించారు. ముగ్గులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ శారద గ్రంథాలయ అధికారి గంగాధర్ యాదవ్ పాఠశాల సిబ్బంది పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట పట్టణ సిఐగా మద్దెయ్య ఆచారి బాధ్యతలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణ సిఐగా మద్దెయ్య ఆచారి గురువారం బాధ్య తలు చేపట్టారు. ఇక్క డ పనిచేస్తున్న సిఐ నరసిం హారావు కర్నూ లు విఆర్ కు బదిలీ కావడంతో చిత్తూరు టూ టౌన్ సిఐగా పనిచేస్తున్న మద్దెయ్య ఆచారి రాజంపేటకుబదిలీపై విచ్చేసి బాధ్య తలు స్వీకరించారు. ఈయన గతంలో చిత్తూరు జిల్లాలోని నగిరి, తిరుపతి తదితర ప్రాంతాల్లో సిఐగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన సీఐ మద్దెయ్య ఆచారికి పట్టణ పోలీస్ స్టేషన్లోని ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళాపోలీసులుఇతరసిబ్బందిస్వాగతంపలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** "ఏకలవ్య ఫౌండేషన్" లో భాగంగా "విద్యా వాహిని" కార్యక్రమంలో మైదుకూరు మండలం తెలుగు గంగ కాలనీలో ఉన్న కస్తూరిబా గాంధీ కళాశాల నందునెల,నెల నిర్వహించే వ్యాసరచన, సర్వే పోటీలలో సెప్టెంబర్ అక్టోబర్ నెలకు గాను సీనియర్ విభాగంలో 6గురికి జూనియర్ విభాగంలో 6గురికి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ చేతుల మీదుగా వివిధ రకాల బహుమతులను ప్రధానంచేయడంజరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అవకాశాలు కోసం ఎదురు చూడకుండా అవకాశాలు సృష్టించే విధంగా తయారు కావాలని అలాగేచదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్, కళాశాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ రిజ్వాన, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు మరువలేనివి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గురువారం గ్రంథాలయ కృషిచేసి గ్రంథాలయ వారి సేవలను వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా గ్రంథాలయ అధ్యక్షురాలు నైనారు మధుబాల గ్రంథాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి,గ్రంథాలయ వారోత్స వాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. బాలల దినోత్సవం వ్యాసరచన పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతుల తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయఉద్యమకారులసేవలనుమరువలేమన్నారు. వారి స్ఫూర్తితో గ్రంథా లయాలనుమరింత అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్న తీరుపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కురబలకోట గ్రంథాలయ అధికారి బి. చంద్రశేఖర్ నాయక్‌గ్రంథాలయసిబ్బందిఏ. పద్మావతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశంసల వెల్లువ

**పులివెందుల మేజర్ న్యూస్ :** ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డికి ఇటీవల కన్ఫామ్ ఐఏఎస్ రావడంతో ప్రశంసల వెల్లువ కురుస్తోంది. గురువారం ఆర్డీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంభూపాల్‌రెడ్డి, తహశీల్దార్లు, ప్రిన్సిపల్స్ సుబ్బయ్య, బాలనారాయణ, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్, డీసీసీ బ్యాంకు ఛైర్మన్ మల్లేల శ్రీవాణి, వివిధ శాఖల డీఈలు, ఈఈ లు, కమిషనర్‌లు పాడా కార్యాలయానికి వచ్చి పూలమాలలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా అందరి అభిమానం చూరగొనడం అదృ ష్టంగా భావిస్తున్నట్లు ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.



## ఆవశ్యకత వల్ల ప్రయోజనాల పై వ్యాసరచన పోటీలు..



**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు, గ్రంథాలయ వారోత్సవాలకు వల్లూరు శాఖ గ్రంథాలయ అధికారిని డి వెంకటేశ్వరమ్మ పిలుపుమేరకు, వల్లూరు పంచాయతీ కార్యదర్శి రామమూర్తి, వీఆర్వో రామమోహన్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలవేసినివాళులర్పించారు,గురువారం వారోత్సవాలలో పాల్గొన్న 50 మంది విద్యార్థిని విద్యార్థులు, అలాగే జెడ్ పి హెచ్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు డాక్టర్కేశ్రీనివాసులు,ఉపాధ్యాయులు తిరుపాల్రెడ్డి, శ్యాంసుందర్ లువిద్యార్థిని విద్యార్థులకు ఆవశ్యకత వాటి వల్ల ప్రయోజనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలునిర్వహించారు,ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## ఆర్చి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని బలిజ కోట ప్రధాన రహదారిలో ఆర్చి నిర్మాణానికి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ భూమి పూజ చేశారు తన సొంత నిధులతో దాదాపు 12 లక్షల రూపాయల వ్యయంతో ప్రజాభిప్రాయం మేరకు ఈ ఆర్చిని నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు ఈ ఆర్చిని శ్రీ వీరాంజనేయ స్వామి ముఖద్వారం అని నామకరణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సీతా వెంకటసుబ్బయ్య లేత్ మిషన్ షరీఫ్ కొండ కృష్ణారెడ్డి ఇమామ్ హుస్సేన్ సెట్టెం ప్రతాప్ పిచ్చయ్య అతికారి రాజా రాముడు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ ఉద్యమకారులకు పూలమాలలతో సత్కరించిన విద్యార్థులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని గ్రంథాలయం శాఖ నందు గ్రంథాలయ అధికారి మండల శ్రీనివాసులు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం గ్రంథాలయములో గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్ ఆర్ రంగనాథన్ అయ్యంకి, వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు ఘనంగా పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుండి 60మంది విద్యార్థినులు పాల్గొని ,గ్రంథాలయ ఉద్యమ నాయకుల చేసిన సేవలను గురించి పూర్తిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయులు పి.ప్రసన్నకుమారి,జె.మయూరి,గ్రంథాలయరీడర్స్తది తరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ



– రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డీడీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** గ్రంథాలయాలకు మహర్దశను తీసుకురావడమే లక్ష్యమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డీడీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మదనపల్లి శాఖ గ్రంథాలయాన్ని ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాలతో కలిసి సందర్శించారు. ఇందులో భాగంగా మూడవ రోజైనా గురువారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తులను స్మరించుకుంటూ అయ్యంకి వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా గ్రంథాలయం నందు విధులునిర్వహించిపదవీవిరమణ పొందిన రామ చంద్ర మహబూబ్ బేగ్ ,మదనపల్లె పాలిటెక్నిక్ లైబ్రేరియన్ జనార్దన్ రెడ్డిలని దుశ్శాలువ మరియు మేమెంటోలతో ఘనంగా సత్కరించుకున్నారు. తదుపరి వారోత్సవాల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీడీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని, అయితే గ్రంథాలయాల ప్రాధాన్యత నేటికీ తగ్గలేదన్నారు. విద్యార్థులు రోజువారి పాఠ్యాం శాలతోపాటు గ్రంథాలయాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. ఈ ఏడాది జిలా ్లవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల కోసం 1.30 లక్షలతో పుస్తకాలు కొనుగోలుచేసి అందు బాటులోకి తీసుకొచ్చామ న్నారు. ఈనెల 20 వరకుజరిగేగ్రంథాలయ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం గ్రంథాలయాలకు విచ్చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందులో భాగంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాపూజీ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు హారిక,వర్ష, విజయ్, మహేష్, శ్రీవిద్య,భవిష్యలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ ,గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ,ప్రముఖ రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి,విశ్రాంత బ్యాంకు మేనేజర్ గొల్లపూడి తిరుపతిరావు, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల గ్రంథాలయ అధికారి జనార్దన్ రెడ్డి,రాజ్ కుమార్ మరియు జ్ఞానోదయ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ దినోత్సవం

**చెన్నూరు మేజర్న్యూస్:** చెన్నూరు శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ నిర్వహకులు కె.హరికృష్ణ ఆధ్వర్యంలో గురువారం గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య,గాడి చర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటాలకు చెన్నూరు మండల రెండవ విధ్యాశాఖధికారి ఎన్.సునీత ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల కాలంలో,బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో కేవలం గ్రంథాలయాలు వారి కోసమే వారికి మాత్రమే పరిమితం అని ప్రజలకు అందుబాటులో లేవని చెప్పారు. కాలక్రమేణగ్రంథాల యాలు ప్రజల కోసం అందు బాటులో ఉండాలని గాడిచర్ల సర్వోత్తమరావు,డాక్టర్ ఎస్. ఆర్.రంగనాథన్,అయ్యంకివెంకటరమణయ్య, పాతూరినాగభూషణం తదితర ఉద్యమకా రులు చేసిన కృషి ఫలితముగా నేడు ప్రతి గ్రామానికి గ్రంథాలయాలు వెలిశాయని వారి జీవిత చరిత్రను గురించిగ్రంథాలయ పాఠకులకు వివరించ డమైనది. అనంతరం గ్రంథాలయ నిర్వా హకుడు



కే.హరికృష్ణగ్రంథాలయఉద్యమకారుల యొక్క జీవితచరిత్రలగురించిపాఠకులకు, విద్యా ర్థినివిద్యార్థులకువివరించడమైనది. ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పాడంటే చేస్తాడు – కష్టమైన నష్టమైన మాట మీద ఉంటాడు

విప్లమాత్మక మార్పులతో 52 నెలలుగా సుపరిపాలన – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా విప్లవాత్మక మార్పులతో 52 నెలల సుపరిపాలన అందిస్తున్నారని, గత పాలకులకు భిన్నంగా మేని పోస్టల్ లో పొందుపరిచిన 99 శాతం వాగ్దానాలను అమలు చేయడం ద్వారా జగన్ చెప్పాడంటే చేస్తాడని మాట నిలబెట్టుకుంటాడని కష్టమైనా నష్టమైన అండగా ఉంటాడని మంచి పేరును దేవుడు దయతో తెచ్చుకోగలిగారని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారంపులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద రంగాపురం సచివాలయం నందు “ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే” కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,వైస్ చైర్మన్ హఫీజ్ , ,జేసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 28కోట్లరూపాయల కు సంబ ంధించిన బోర్డింగ్‌ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడంజరిగింది,కార్యక్రమంలో వార్డ్‌కౌన్సిలర్‌చంద్ర ,ఖాదర్, డాని యల్ ,పార్టీ నాయకులు రాజుల పురుషోత్తం రెడ్డి, డేనియల్,వి.రామకృష్ణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వి.రామ లక్ష్మణ రెడ్డి, మహేష్ రెడ్డి ,వి.రామ మోహన్ రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, దాదా వల్లి, వసు,అంగొడల్ల మహేష్, ఫకృద్దిన్,మహబూబ్ బాషా, సచివాలయం కన్వినర్ లు ,పవన్ రెడ్డి , సుధీర్ రెడ్డి, శ్రీరాములు, సిద్దయ్య గృహ సారథులు సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు

# జనసేన పార్టీ సభ్యత్వానికి క్రియాశీలక సభ్యత్వంకు రాజీనామాకు సిద్ధం

పులివెందులలో జనసేన పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించాలి – యువరాజు ,తుపాకులచంద్ర

**పులివెందుల మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ సభ్యత్వం కు క్రియాశీలక సభ్యత్వం కు రాజీనామాకు సిద్ధం చేస్తున్నట్టు జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ తుపాకు చంద్ర మరియు యువ నాయకుడు. మాదాసు యువరాజు రాజీనామాకు సిద్ధం చేశారు. గురువారం పులివెందుల వైయస్సార్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాయకులు పులివెందులలో ఎంతో కష్టపడినా నాయకులకు కాకుండా పార్టీకి ఎటువంటి సంబంధం లేనటువంటి వారికి పార్టీలో బాధ్యతలు ఇవ్వడం పట్ల నిరసనగా పార్టీకి పార్టీ సభ్యత్వానికి క్రియాశీలకు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జనసేన పార్టీ అధిష్టానానికి తెలియజేస్తూ,పార్టీ కోసం కష్టపడిన వారి కాకుండా జిల్లా నాయకులకు భజన చేసే వారికి పార్టీలో గుర్తింపు ఇస్తున్నారని, ప్రాణాలకు తెగించి పులివెందుల నియోజకవర్గం జనసేన పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు దక్కట్లేదని, మాదాసు యువరాజ్ తెలిపారు. పార్టీలో ఏనాడూ పులివెందుల నియోజకవర్గంలో జనసేన కోసం ఒక్క ప్రోగ్రాం చేయని వారికి కూడా పదవి ఇస్తున్నారని



కష్టపడిన వారిని గుర్తించకపోగా అవహేళన చేస్తున్నారని,జిల్లా నాయకులు మేల్కొని కష్టపడి జనసేన కోసం పోరాడుతున్న జనసైనికులకు తగిన గుర్తింపు ఇవ్వాలని జనసేన నాయకుడు తుపాకుల చంద్ర..యువరాజు తెలిపారు.

# బాలల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉంది

– అన్నమయ్య జిల్లాను మార్చాలని కలెక్టర్ అదేశం – పోర్డ్ సంస్థ డైరెక్టర్ జెల్లా లలితమ్మ వెల్లడి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్.ఎఫ్.హెచ్.ఎస్.ఎస్ 5 ప్రకారం భారత దేశంలో అత్యదిక బాల్యవివాహాలు జరిగిన 10 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29.3 శాతం ఉన్నాయనిమదనపల్లి పోర్డ్ సంస్థ డైరెక్టర్ జెల్లా లలితమ్మ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ కోవిడ్ ప్రభావం వలన ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఆడ పిల్లల సంరక్షణలో భాగంగా అనేక కుటుంబాలు పేదరికం,ఇద్దరు లేక ముగ్గురు అడపిల్లలు ఉన్న కుటుంబాలు,ప్రత్యేకత ప్రతిభా వంతులు,బడిబ యట పిల్లలు, బాలకార్మికులు, కలిగిన కుటుం బాలు,గతంలో బాల్యవివాహాలు జరిగిన కుటుం బాలు మేనరిక వివాహాలు,ఆస్థులు కపాడుకోవడం కోసం,మరీ ముఖ్యంగా హైస్కూల్స్, కాలేజీలు, దూరంగా ఉండడం,రక్షణ భయంతో దూర ప్రాం తాలకు ఆడపిల్లలను తల్లితండ్రులు పంపకపోవడం మొదలగు కారణాలతో పెళ్లిళ్లు జరుగుతున్నాయని వివరించారు.ప్రభుత్వం పిల్లల కోసంఅమ్మ ఓడి,విద్యా దీవెన,వసతి దీవెన పథకాలు అమలు చేస్తుందని 18 ఏళ్ళు నిండిన వారికి మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం వర్తిస్తుందని విషయాన్ని ఆమె గుర్తు చేశారు.అన్నమయ్య జిల్లా కలెక్టరు ఈ విషమాన్ని చాలా సీరియస్ గా తీసుకుని అన్ని శాఖల అధికారులు కలిసి కట్టుగా పనిచేయాలని సూచిం చారన్నారు.రిస్క్ లో ఉన్న ఆడపిల్లల కుటుంబాలు గుర్తించి వారిని గ్రామ స్థాయి అధికారులు, సచివా లయ సిబ్బంది రెగ్యులరుగా పర్యవేక్షించాలని, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని,ప్రతి బాలిక 18 సంవత్సరాల వరకు బడికి వెళ్ళేటట్లు చూడాలని నవంబర్ 1వ తేదీన జరిగిన సి.ఎం.పి.ఓల వర్క్ షాపులో కలెక్టర్ తెలియజేశారన్నారు.అన్నమయ్య జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా సాధనలో అందరు కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు.బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు,బాలల దినోత్సవాన్ని పురస్క రించుకొని నవంబర్ 14వ తేదీ నుండి బాలల హక్కుల దినోత్సవం 20వ తేదీ వరకు పోర్డ్ సంస్థ అధ్వర్యంలో క్రై సంస్థ సహ కారంతో నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ర్యాలీలు,సమావేశాలు నిర్వహించి బాలల హక్కుల పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించడం,పట్టణంలో ఉండే 3 నుండి 18 సంవత్సరాల పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందాలి,ప్రభుత్వం పిల్లల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందాలన్నారు.అంతే కాకుండా బడి బయట పిల్లలు,బాల కార్మికులు లేకుండా, బాల్యవివాహాలు జరగకుండా ప్రజలను చైతన్య పరిచి,బాల్యవివాహాలు,బాలకార్మిక రహిత నవసమాజ స్థాపన కోసం పోర్డ్,క్రై సంస్థలు పనిచేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ప్రమీల,మండల కో–ఆర్డినేటర్ రాధారాణి, అల్తాఫ్,సంపూర్ణ,నరసింహాలు పాల్గొన్నారు.

# ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఏకలవ్య ఫౌండేషన్ వారు సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో నిర్వహించిన గ్రామంలోని సర్వే పరీక్షలు ప్రతిభ కనబరిచిన వారికి ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి బాలుర ఉన్నత పాఠశా లలో గురువారం హెచ్ఎం వెంకటేశ్వర్లు బహుమతులు విద్యార్థులకు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని చెకుముకి టాలెంట్ పరీక్షలు ఏకలవ్య ఫౌండేషన్ వారు నిర్వహించే వ్యాస రచన పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసుకోవచ్చని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనడం జ్ఞానాన్ని పెంపొందించుకోవడం మంచిదన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యత అక్షర సిద్ధ బ్యాంకుల ద్వారా నిరుపేదలు పొందిన లబ్ధి బహిరంగ ప్రదేశాలలో మల్ల విసర్జన కార్యక్రమాలు పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.దీంట్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రతిభ కనబరిచిన వారిలో ఆరో తరగతి ఏడో తరగతి రోహిత్ కుమార్ వెంకటేష్ ఏడుకొండలు వెంకటేష్ మౌలాలి సందీప్ 8 9 10 తరగతి విద్యార్థులు హుస్సేన్ భాష తాజ్వలి కార్తీక్ తాజుద్దీన్ కిరణ్ లు బహుమతులు అనుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డన్న,సుజాత, జయంతి, మహాలక్ష్మమ్మ, ఉమావాయి కృష్ణమ్మ నారా నాయక్ ఆంజనేయులు నాయక్ సుబ్బలక్ష్మి వరలక్ష్మి, గౌసియా తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా ఎస్టియు సభ్యత్వ నమోదు,ఉపాధ్యాయుల సమస్యల సేకరణ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం నందు ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎస్ టి యు స్టేట్ కౌన్సిలర్ రవీంద్రనాథ్ రెడ్డి మండలాధ్యక్షులు ఆరిఫుల్లా అధ్యక్షతన రాయవరం, మడితాడు ,జి.కె.రాచపల్లి,సుండుపల్లి,తిమ్మాసముద్రం, ఉర్దూ, తెలుగు ప్రాథమిక మరియు ఉన్నతపాఠశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. తమ దృష్టికి వచ్చిన సమస్యలను రాష్ట నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియ జేశారు .అలాగే రాష్ట్రోపాధ్యాయసంఘం ఉపాధ్యాయుల సమస్యల పై ఎప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలోమండలంలోనిఎస్టియు నాయకులు రవీంద్రా రెడ్డి,ఆరిఫుల్లా, గణపతిఇస్మాయిల్,భీమ్లానాయక్ ,నాగరాజ నాయక్ , ,జాబీవుల్లా ,మణికంఠ , కృష్ణా నాయక్,అజిజుర్ రెహ్మాన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రా కు మళ్లీ సీఎంగా జగనే రావాలి

– స్టేట్ ఆప్కాస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం అక్కల్ రెడ్డి పల్లె సచివాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అక్కల్ రెడ్డి పల్లె పంచాయతీ పరిధిలో దాదాపు 19 కోట్ల 21 లక్షల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జగన్మో హన్ రెడ్డి విద్యకు వైద్యకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పేదవారికి అందుబా టులోఉండేవిధంగాసౌకర్యవంతమైన ఆరోగ్య పథకాలను అందిస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు కన్వీనర్లకు ప్రచార సామాగ్రిని అందజేసి సలహాలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్ను రాజశేఖర్ జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ వైసీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** వరిలో పంట మార్పిడి గురించి అనాదిగా సాగు చేస్తున్న రెండు మూడు పంటల సాగు నుంచి ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను దృష్టి సారించాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ వి. రామమూర్తి తెలిపారు. సిద్ధవటం మండల పరిధిలోని టక్కోలు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరికి బదులుగా సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలకు ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వరికి బదులుగా వైవిధ్యకరమైన పంటల సాగు అనే ప్రాజెక్ట్ ద్వారా రైతులకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. కెవికెల ద్వారా రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. కడప జిల్లాలో రెండు మూడు సీజన్లలో పండిస్తున్న వరి పంటలో లాభాల బాటలేకపోవడంవలననేలస్వభావందెబ్బతినడంవలన నీటి కొరత ఏర్పడడం వలన రైతులు ఇతర ప్రత్యామ్నాయ పంటలు అనగా పప్పు ధాన్యాలు, నూనె పంటలు, చిరు ధాన్యాలు వంటివి సాగు చేయడం వలన అధిక దిగుబడిని సాధించవచ్చును తెలియజేశారు. డాక్టర్ కే సాయి మహేశ్వరి శాస్త్రవేత్త కృషి విజ్ఞానకేంద్రంఊటుకూరుఎ.వంశీఅగ్రికల్చర్అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ సర్వే ఆకస్మిక తనిఖీ

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పెద్దపాల్యం గ్రామంలో చేపడుతున్న సమగ్ర భూ సర్వేను గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ పి ఎస్ గిరీష ఆదేశాల మేరకు జిల్లా సర్వే అధికారి జయరాజ్ జగనన్న భూ హక్కు, భూ రక్ష రీ సర్వే పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రీ సర్వేలో ఎదురవుతున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై సర్వే సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే భూ సర్వే ద్వారా రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురవకూడదని సూ చించారు.రైతులు భూసర్వేను కచ్చితంగా ఉపయోగించుకోవాలని, దీనివలన రైతులకుఎంతోఉపయోగకరమనితెలిపారు. అనంతరం పెద్దతిప్ప సముద్రం, బి కొత్తకోట మండలాలలో తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిఐఓఎస్ లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, మండల సర్వేయర్ శ్యామల, రీ సర్వే డిటి లక్ష్మి, మండలంలోని గ్రామ సర్వేయర్లు జావిద్, ఫిరోజ్, ప్రసాద్,బావ జాన్,వాసు, అనిల్, ప్రదీప్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి,జనసేన ఆత్మీయ సమావేశం...



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం – జనసేన ఆత్మీయ సమావేశం బద్వేల్ నందు జరిగింది.ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , రితేష్ రెడ్డి , తెలుగుదేశం ఇన్చార్జి బొజ్జ రోశన్న మరియు జనసేనా పార్టీ బసవి రమేష్ బద్వేల్ నియో జకవర్గ ఇంచార్జ్‌నందకిషోర్ సమన్వయ కోఆర్డినేటర్‌మురళీకృష్ణ సమన్వయ కోఆర్డినేటర్‌తరుణ్ బద్వేల్ మండల నాయకులుపెంచలయ్య పాల్గొన్నారు



# స్వచ్ఛభారత్ పై అవగాహన

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం స్వచ్ఛ భారత్ అను కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత–పరిసరాలపరిశుభ్రత అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.56వగ్రంథాలయవారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు శాంత కుమారి, పద్మ లింగా రెడ్డి, లైబ్రేరియన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఓ సవరించండి

## ఎమ్మెల్యే మేడాకు జర్నలిస్టుల వినతి



**సుండుపల్లె మేజర్ న్యూస్:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ఈ నెల నవంబర్ 3 న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వచ్చిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 395 లో మార్పులు, సవరణలు చేయాలని కోరుతూ ఏపియు డబ్ల్యూజే రాష్ట్ర,జిల్లా శాఖ ఆదేశాల మేరకు గురువారం రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డికి ఏపియుడబ్ల్యూజే యూనియన్ నాయకులు పల్లం చందు (విశాలాంధ్ర), తిరుపాల్ నాయక్ (ఆంధ్ర జ్యోతి),సుబ్బరామ (ప్రజాశక్తి),రమేష్ ఆచారి (సూర్య) బండి రామాంజులు నారాయణ రాజు (సాయంకాలం) అరుణ్ కుమార్ (ఆర్ బి ఎన్) సాంబ(సూర్య) సలీం (నేను సైతం) రెడ్డి శేఖర (న్యాయం )తదితరులు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పిం చారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడాన్ని స్వాగతిస్తున్నా మని అయితే ప్రభుత్వం విడుదల చేసిన జిఓ తమను నిరాశపర్చిందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు ఈ జిఓ నిరాశ పరిచింది. అందులో ప్రకటించిన నియమ నిబంధనల కారణంగా చాలా మంది జర్నలిస్టులు అనర్హులుగా మిగిలి పోతారని తెలి పారు. 2019 జిఓ ప్రకారం కాంప్లిమెంటేషన్ చేశారు. దీంతో ఎవరికి వస్తాయో,ఎవరికి రావో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. జర్నలిస్టులలో కొందరికి మాత్రమే అవకాశం ఇస్తూ ఎక్కువ మందికి ఇళ్ల స్థలాన్నినియమ నిబంధనలను సవరించాలని కోరారు. జర్నలిస్టులు అందరికీ ఇళ్లు ఇస్తామన్నమీఎన్నికల వాగ్దానం సం పూర్ణం గా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు పోయి జర్నలిస్టులు అందరికి న్యాయం చేయాలని జర్నలిస్టులు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ పాలసీ అయినప్పటికీ తన వంతు బాధ్యతగాతప్పకుండాజర్నలిస్టులకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# టీడీపీ ఘన విజయం సాదించాలి : వైసీపీని మట్టి కరిపించేందుకు సమిష్టిగా కృషి

## టీడీపీ, జనసేన సమన్వయ సమావేశంలో పుత్తా..



**కమలాపురం మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంలో టీడీపీ ఘన విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గం ఇంచార్జి పుత్తా నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు. కమలాపురం లో గురువారం నిర్వహించిన టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఇప్పుడే అన్ని రకాల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు. వైసీపీలో ఉండే నాయకులు కూడా ఆ పార్టీని వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరుతున్నారని చెప్పారుఎన్నికలనాటికి కీలకమైన నాయకులు కూడా టిడిపిలో చేరే అవకాశాలు లేకపోలేదు అన్నారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తాను చేస్తున్న అక్రమాలను అడ్డుకున్న వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని వివరించారు. ఆయనపై కూడా పూర్తి వ్యతిరేకత ఉందని దీంతో పదవులు సైతం వదులుకొని టిడిపిలో చేరుతున్నార న్నారు. ఎమ్మెల్యే వ్యవహార శైలిపై అధికారుల్లో కూడా మార్పు వస్తుందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం తెలుగుదేశం పార్టీతో కలిసి పని చేసేందుకు జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ప్రజలకు ఇస్తున్న కానుకలు ఏ నాయకుడికి సొంత జేబులో నుంచి తీసి ఇవ్వలేదని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ఈ జగన్మోహన్ రెడ్డి ప్రజలపై భారం మోపుతు న్నారన్నారు. త్వరలో చేపట్టబోయే ప్రచారంలో తెలుగ ుదేశం పార్టీ జనసేన కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పనిచే యాలని సూచించారు. ప్రతి జన సైనికుడు టిడిపి తో కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష, కమలాపురం మండల టిడిపి అధ్యక్షులు రాఘవరెడ్డి, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ టిడిపి జంపాల నరసింహారెడ్డి, కమలాపురం జనసేన ఇన్చార్జి ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, చెన్నూరు మండల టిడిపి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కమలాపురం జనసేన సమన్వయకర్త రామ్ సిద్దు, మల్లికార్జున్ రెడ్డి, టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# విషం తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం...



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీ తనకంటివారి పల్లి గ్రామానికి చెందిన వెంకటనారాయణ కుమారుడు మణికంఠ 26 భార్య అలిగి పుట్టింటికి వెళ్లిందని మనస్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషంతాగిఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# వై ఏపి నీడ్ జగన్ కార్యక్రమంలో ధ్వజా రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లో చియ్యవరం సచివాలయ నందు వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా డిబిటీ నాన్ డిబిటీ ద్వారా అక్షరాల 20 కోట్ల 88లక్షల 54,000 వేల 182 రూపాయల మంజూరు అయినందున నేమ్ బోర్డ్ ను వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి ఆవిష్కరించి అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాల అమలు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలందరికీ జీవన ప్రమాణాలు కల్పన,సామాజిక న్యాయ నినాదంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు,సమచిత స్థానం కల్పిస్తూ, మహిళా సాధికారతకు పీఠం వేస్తూ, సంక్షేమ పథకాలు అందాయని,మొత్తంగా ఈ నాలుగున్నర సంవత్సరంలో,ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా చేకూరిన లబ్ధి, గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ, ఈ కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలన్న, పేద బడుగు బలహీన వర్గాలక మేలు జరగాలన్న మరల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అన్నారు అనంతరం వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసిగ్రామస్తులతోమాటమంతి జరిపిన వైయస్సార్సిపి నాయకులు ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామ రాజుజడ్పిటిసిపాలెంకోటరత్నమ్మ చంద్ర వైయస్సార్సిపి సీనియర్ నాయకులు చంద్రరాజు చెంచు రెడ్డి ఈఓపిఆర్డీ నాగార్జున, ఎంపీటీసీ విజయ వైస్ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ మహేష్ సచివాలయ సిబ్బంది సచివాలయం కన్వీనర్లు గృహసారథులు వైయస్సార్సిపి నాయకులు కృష్ణారెడ్డి నాగేంద్ర కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డీఎంకే పార్టీ కార్యదర్శిగా వలిస గాండ్ల సుబ్బరాయుడు..

**కడప మేజర్‌న్యూస్ :** కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల డిఎంకె పార్టీ కార్యదర్శిగా వలిసాగాండ్ల సుబ్బరాయుడు ను నియమిస్తున్నట్లు ఏపీ తెలంగాణ డీఎంకే పార్టీ రాష్ట్ర కన్వీనర్ మూర్తి చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.గురువారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప అన్నమయ్య జిల్లాలకు డీఎంకే పార్టీ కన్వీనర్‌గా వలిసాగాండ్ల సుబ్బరాయుడును నియమిం చినట్లుగాతెలిపారు కడప,అన్నమయ్యజిల్లాల పార్టీ నీ బలోపేతం చేయా లని తెలిపారు. అనంతరం సుబ్బరాయుడు మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ పార్టీలు కుల మత చాందసవాదంగా మారాయని వాటిని రూపుమాపేందుకు పక్క రాష్ట్రమైన తమిళనాడు డిఎంకె పార్టీ అధినేత స్టాలిన్ అడుగుజాడల్లో నడుస్తామని అలాగే పార్టీని బలోపేతం చేయడా నికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల వెనుకబడి ఉందని అభివృద్ధి కోసం డీఎంకే పార్టీలో చేరమన్నారు. ఏపీలో యువతకు ఉదయ్ నిధిస్టాలిన్‌చేకడప,అన్నమయ్యఉమ్మడిజిల్లాలకు అభివృద్ధి చేస్తామన్నారు. డిఎంకెపార్టీనాయకులుసాత్విక్‌రాజు,సాజిద్,ఆఫ్రిక్,శివ,వెంకటేష్, పాల్గొన్నారు..



# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన నామాల గుట్ట



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మొదలవడంతో అయ్యప్ప మాల దరణ స్వీకరించిన అయ్యప్ప భక్తులు బుధవారం మండలంలోని నామాల గుట్టపై నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప నామస్మరణతో మారుమోగించారు.గురుస్వాములు వెంకటేశు , నరసింహారెడ్డి, గంగరాజు,సుధీరు,గంగాధర్ రాజు ల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప మాలధార భక్తులు పాల్గొని అయ్యప్ప భజనలతో పరవశింప చేశారు. కన్నె స్వాములకు మాలాధారణ వేసి స్వామి యే శరణమయ్యప్ప అంటూ స్వామి శరణాలను పలకరించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదానాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురు స్వాములు, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నారాయణ పల్లెలో మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

– మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారాయణ పల్లి గ్రామంలో నేడుసాయంత్రం మీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతున్నట్లు రమణారెడ్డి తెలిపారు.కావున మండలంలోని టీడీపి నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

# ఈనెల 17న జిల్లా నిఘా ,పర్యవేక్షక కమిటీ సమావేశం

జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి జాకీర్ హుస్సేన్

అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ : ఈనెల 17న జిల్లా కేంద్రం రాయచోటి లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జాకీర్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 24 మూడవ త్రైమాసికానికి సంబంధించి ఏర్పాటు చేసిన జిల్లా నిఘా మరియు పర్యవేక్షక కమిటీ సమావేశం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటలకు జరుగుతుంద న్నారు. జిల్లాలోని నిఘా మరియు పర్యవేక్షక కమిటీ సభ్యులందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## జేఎన్టీయూఏ హాకీ జట్టుకు మిట్స్ విద్యార్థిని ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఎం.బి.ఏ చివరి సంవత్సరం చదువుతున్న కె.నాగలక్ష్మి హాకీ మహిళా జట్టులో జేఎన్టీయూ అనంతపూర్ ఇంటర్ యూనివర్సిటీ సెలక్షన్లలో యూనివర్సిటీ టీంకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాలేజీ,కలికిరిలో జరిగిన సెలెక్షన్లలో ప్రతిభ కనబరిచి యూనివర్సిటీటీంకుఎంపికైనట్లుఆయన అన్నారు.ఎంపిక అయిన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# ఐలమ్మ కాలనీ సమీపా భాకరాపేట చెరువు ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

కబ్జాకు గురవుతున్న స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి – ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేలు ప్రజాసంఘాల ఐక్యవేదిక బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐలమ్మ కాలనీ వద్ద ఆక్రమణకు గురవుతున్న భాకరాపేట చెరువు ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక పట్టణ కన్వీనర్ కె.శ్రీను మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ రోజురోజుకీ విస్తరించడం, ఐలమ్మ కాలనీ సమీపాన నూతన రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు కానుండడం, మహమ్మద్ కాలనీ లో స్థలాల వ్యాపారం జోరుగా సాగుతున్నడంతో కబ్జాదారులు ఐలమ్మ కాలనీ సమీపానగల భాకరాపేట చెరువును సైతం వదలక కబ్జా చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న కబ్జాదారులపై మొక్కుబడి చర్యలు తప్ప వారిపైన క్రిమినల్ కేసులు,నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అధికారుల



వైఫల్యంతోనే కబ్జా దారులు యదేచ్చగా స్థలాన్ని దక్కించుకునే ప్రయత్నాలు అధికార పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారని ఇప్పటికైనా సంబ ంధిత అధికారులు చోద్యం చేయక కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని, ఆక్రమిత స్థలంలో గత ప్రభుత్వ హయాములో మున్సిపాలిటీకి కేటాయి ంచిన ఓపెన్ జిమ్ పరిక రాలను అమర్చి స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా పట్టణవాసులకు ఉపయోగ పడేటట్లు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రానున్న కాలంలో తమ సంఘ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలుచేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ నాయకులు ఆంజనేయులు, సురేంద్ర, డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ గురుదేవి, ఐద్వా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి రత్తమ్మ నాయకురాలు మస్తాన్ బీ, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు గంప సుబ్బరాయుడు, రజక వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు చెప్పలి సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఓబులేసు, పట్టణ నాయకులు బాబయ్య, రాజగోపాల్, మతకల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆదరణ చూడలేకనే బీటెక్ రవి అక్రమ అరెస్టు

బీటెక్ రవి అరెస్టు ఖండించిన కొడుకు రామిరెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న వంటి బీటెక్ రవికి లభిస్తునటువంటి ప్రజా ఆదరణ భరించలేకనే వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్టు బీటెక్ రవి కుమారుడు రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ పులివెందులలో టిడిపి కార్యాలయం ప్రారంభించినప్పుడు వచ్చిన రెస్పాన్స్, తాము పార్టీ కార్యక్రమాలు చేస్తున్నప్పుడు తమకు మంగళహారతులు పడుతున్నారని, ఇవి చూసి ఓర్వలేక మా తండ్రిపై ఆక్రమ కేసులు బనాయి స్తున్నారని, వైసిపి వాళ్ళు ఓడిపోతారని భయంతో తమను భయపెట్టాలని ఉద్దేశంతో ఈ అక్రమ అరెస్టు చేయడం జరిగిందని, బిటెక్ రవి అరెస్టు చేసినప్పుడు గన్మెన్లను అనుచరులను అందర్నీ పక్కనపెట్టి తన తండ్రి ని అరెస్టు చేయడం దారుణమని, పది నెలల క్రితం కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు బీటెక్ రవి అందుబాటు లేక అరెస్ట్ చేయాలెదని అనడం విడ్డూరమని, 353 సెక్షన్ ను 333 సెక్షన్ కింద ఆల్టర్ చేసి బీటెక్ రవిని అరెస్ట్ ఆక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెదేపా శ్రేణులు ఎవరు ధైర్యాన్ని కోల్పో వద్దన్నారు.

# వాత్సల్య చారిటబుల్ ట్రస్ట్ నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోనిరిలయన్స్ స్మార్ట్ వారు ఏర్పాటు చేసిన కాంట్రిబ్యూషన్ పాయింట్ ద్వారా సేకరించిన అమౌంట్ ను వివేకానంద కాలనీలోని వాత్సల్య చారిటబుల్ ట్రస్ట్ కి ప్రతి నెల నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందని రిలయన్స్ స్మార్ట్ మేనేజర్ తెలిపారు. కావున స్మార్ట్ మేనేజర్, టీమ్ ను ట్రస్ట్ యాజమాన్యంరాజేష్,సౌజన్య,తదితరులు అభినందించారు.



# మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** నేడు శుక్రవారం వేంపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గోనుమాకులపల్లి ఫీడర్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఇఇ గురుమోహన్ రెడ్డి తెలిపారు. రామిరెడ్డిపల్లి, అయ్యవారిపల్లి స్టేషన్ నియంత్రణలో ఉన్న గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని రైతులు, వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# జన్మదినం సందర్భంగా వృద్ధులకుస్వీట్స్ పండ్లు పంపిణీ చేసిన గుద్దేటి ఇంద్రసేనా రెడ్డి..





**వల్లూరు మేజర్‌న్యూస్ :** మన జన్మకి ఒక అర్థం ఉండాలి అనే భావంతో, గుద్దేటి ఇంద్రసేనారెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వీట్స్ పండ్లు పంచడం అభినందనీయమని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, పుట్టడం మరణించడం దేవుడు రాసిన రాత, కానీ ఈ భూమి పైకి వచ్చిన మనం మానవత్వంతో ఏమి చేశాం, మనకు ఉంది ఉన్నదాంట్లోనే లేనివారికి సహాయ పడదాం అనే భావంతో ప్రొద్దుటూరుకి చెందిన గుద్దేటి ఇంద్రసేనారెడ్డి, వల్లూరు బీచు వారిపల్లి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జన్మదినం సందర్భంగా గురువారం మై హెల్ప్ యు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వీట్స్ పండ్లు పంచడం జరిగింది, ఇలా మనిషి మానవత్వం చాటి ప్రతి ఒక్కరూ లేనివారికి సహాయపడడం మంచిదని, ఇంద్రసేనారెడ్డిని అభినందించారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరులో అకడమిక్ ఆడిట్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ఈరోజు అకడమిక్ ఆడిట్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి ధ్యక్షతన నిర్వహించడం జరిగింది.అకడమిక్ ఆడిట్ అడ్వైజర్స్ గా డాక్టర్ వెంకట్రావు పోరుమామిళ్ల మరియు డాక్టర్ భూషణ్ కుమార్ జమ్మలమడుగు ఆఫీసర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు నందు తనిఖీ చేయడం జరిగింది.కళాశాలలోని అన్ని విభాగాల ను ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ చెన్న రాయుడు అకడమిక్ ఆఫీసర్ తో కలిసి అన్ని విభాగాలను తనిఖీ చేశారు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించడం జరిగినది. ఇందులో 2021- 22 మరియు 2022- 23 సంవత్సరాల కార్యక్రమాలను పరిశీలించి పురోగతికి తగు సూచనలను చేయడం జరిగింది.కళాశాల యందు చక్కటి అనుభవమైన అధ్యాపకులు ఉన్నారని పరిశోధనలు అనేక రీసెర్చ్ పేపర్స్, పీహెచ్డీ గైడ్ షిప్ కలిగిన అధ్యాపకులు ఉండటం అభినందనీయమని అకాడమిక్ అడ్వైజరీ ఆఫీసర్ వెంకట్రావు కొనియాడారు.అలాగే నేషనల్ సెమినార్స్ వర్క్ షాప్ ను జరగవలసినటువంటి ఆవశ్యకతను అధ్యాపకుల పైన తెలియజేశారు. అలాగే దగ్గర్లో ఉన్నటువంటి పరిశ్రమలతో , విద్యా కేంద్రాలతో ఎంఓయుల ద్వారా విద్యా ప్రమాణాలను పెంచవలెనని తెలియజేశారు.కళాశాల యందు విద్యార్థుల సంఖ్యను పెంచడం కళాశాలయొక్కనాణ్యతప్రమాణాలుపెంచవలసిందిగా తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులతోఅడ్వైజరీఆఫీసర్స్ సమావేశపరిచి కళాశాలలో జరుగుతున్నటువంటి పురోగతిని వారికి అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.



# రాయచోటి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డా. ఎన్. తులసిరెడ్డి

**రాయచోటి మేజర్‌న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో, రాయచోటి అసెంబ్లీ నియోజవర్గంలో విజయ పతాకం ఎగిరేటట్లు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి పిలుపు నిచ్చారు.గురువారం రామాపురం మండలం గంగనేరు క్వార్టర్స్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగమణి రెడ్డి కుమార్తె వివాహానికి కాంగ్రెస్ నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి రాహు కేతువు లుగా దాపరిచారని, ప్రాంతీయ పార్టీలైన వైకాపా ,టిడిపి, జనసే పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలయ్యారని అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన చారిత్రక అవశ్యకత ఉందన్నారు.రాయచోటి నియోజక వర్గానికి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి అందులో ఏడు సార్లు కాంగ్రెస్, మూడుసార్లు టిడిపి, మూడుసార్లు వైకాపా, ఒకసారి కిసాన్ ప్రజా పార్టీ, ఒకసారి స్వతంత్ర పార్టీ ,ఒకసారి ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిచారని ఆయన చెప్పారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడమే కాంగ్రెస్ లక్ష్యం అని తులసి రెడ్డి నొక్కి ఒక్కడించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తామని పునరు ద్ఘాటించారు. మూడు లక్షల రూపాయల వరకువ్యవసాయ రుణాలు మాఫీ. 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ సరఫరా.ప్రతి నిరుపేద కుటుం బానికి నెలకు రూ. 6000 ఆర్థిక సాయం. ప్రత్యేక హెూదా అమలు.రాయలసీమ కు, ఉత్తరాంధ్రకు, బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ అహ్మద్, డీసీసీ అధ్యక్షుడు అల్లాబకష్, డెలిగేట్ మహమ్మద్ గౌస్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, జిల్లా కార్యదర్శి యహియా భాష,మాజీ పట్టణ అధ్యక్షుడు శర్వాణి ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# కండిషన్ లేని బస్సులను తొలగించాలని వినతి


ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకుల

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** కండిషన్ లేని బస్సుల ప్రయాణం ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు.గురువారం డివైఎఫ్ఐ అధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్టీసి డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు డిపో నుండి చెన్నై,విజయవాడ,తిరుపతి,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు వెళుతున్నాయని నిత్యం వందల మంది ప్రజలు వివిధ కార్యక్రమాలకు ప్రయాణాలు చేస్తుంటారు అన్నారు. అటువంటి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు. బుధవారం నాడు రాత్రి విజయవాడ నుండి జమ్మలమడుగు కు వచ్చే జమ్మలమడుగు ఆర్టీసి బస్సు గుంటూరు వద్దకు రాగానే వివిధకారణాలతోనడిరోడ్డు మీద ఆగిపోయింది అన్నారు.రాత్రి 10 గంటల సమయంలో ఆగిపోతే అర్ధరాత్రి 2.30 నిమిషాల వరకు పట్టించుకునే వారే లేరుఅన్నారు.అనంతరంఆర్టీసి అధికారులు ఇతర బస్సులో ప్రయా ణికులను పంపించారు అన్నారు.మొన్న విజయవాడలో సంఘటన మరువక ముందే ఇప్పుడు బస్సు ఇతర కారణాల రీత్యా ఆగిపోవడం ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసింది సంఘటన అన్నారు.ముందుగా బస్సు సర్వీసులు బయలుదేరే ముందు కండిషన్ వుందా,లేదా అని చూసుకోకుండా పంపిస్తే ఇలానే జరుగుతాయి అన్నారు.ఏదైనా జరిగి వుంటే భాధ్యత ఎవరు వహిస్తారు అన్నారు.ప్రస్తుతం ఆర్టీసి అధికారులు హైయర్ బస్సుల మీదా మైంటైనెన్స్ సరిగ్గా చుసుకొకపోవడంతో నిర్లక్ష్యంగా బస్సు యాజమాన్యం వారు వహిస్తున్నారు అన్నారు. నిత్యం తనిఖీలు చేస్తే ఇటువంటివి జరుగకుండా వుంటాయి అన్నారు.ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు సరైన కండిషన్ లు లేని హైయర్,ప్రభుత్వ బస్సులను మర మ్మతులు నిర్వహించి బాగలేని వాటిని తొలగించాలని కోరుతున్నం అన్నారు.కార్యక్రమంలో కృష్ణారెడ్డి,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణతో విద్యార్థినులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

– మదనపల్లె బాలికల జూనియర్ కళాశాల ప్రినిపాల్ బాలకృష్ణమూర్తి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని మదనపల్లె బాలికల జూనియర్ కళాశాల ప్రినిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు.గురువారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మదనపల్లె బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు విద్యతో పాటుఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కర్ణాటక రాష్ట్రం,బెంగుళూరుకు చెందిన ఉన్నతి ఆర్గనైజషన్ సహకారంతో ఒకేషనల్ స్పోకెన్ఇంగ్లీష్,లైఫ్ స్కిల్స్,కంప్యూటర్ అప్లికేషన్స్ తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతోం దన్నారు.ఒక్కొక్క బ్యాచ్‌లో 60 మందికి ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 30 రోజులుపాటు రెండు బ్యాచులుగా జరిగే ఈ శిక్షణ తరగతులు పూర్తి చేసిన వాటికీ ఇంటర్ పూర్తి చేసిన అనంతరం ఉపాధికి హామీ ఉంటుందన్నారు. ఉన్నతి ఆర్గనైజషన్ ట్రైనర్ జ్యోతి మాట్లాడుతూ సమాజంలో ఉద్యోగ,ఉపాధి రం గాల్లో రానించడానికి వీలుగా ఆంగ్లంలో ప్రవీణ్యాన్ని పెంపొందిం చడం,స్టేజ్ ఫియర్ పోగొట్టటం, కంప్యూటర్ అప్లికేషన్లపై సమగ్ర శిక్షణ,లైఫ్ స్కిల్స్ తోపాటు వివిధ అంశాలపై వారికి సంపూర్ణ అవ గాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నైపుణ్య శిక్షణ పూర్తి చేసిన వారికి వివిధరంగాల్లోఅవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాసులు, యం.వి. నాయుడు, సుధాకర్ రావు,సాదియా విద్యార్థినులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమం- జగనన్న సురక్షతో సంపూర్ణం

పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదు అన్న తపన తాపాత్రయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో అర్హులందరికీ పథకాలు అందే విధంగా చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వై.ఏపీ. నీడ్స్ జగనన్న కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్ద కొండప్ప కాలనీ సచివాలయం నందు సచివా లయంకు సంబంధించిన ప్రజలకు ఇప్పటి వరకు 48కోట్ల 46 లక్షల70వేల 447 రూపాయల మొత్తం వెచ్చించి డిష్ప్లే బోర్డ్ ఏర్పాటును గౌరవ మున్సిపల్ ఇంచార్జి శ్రీ వై.ఎస్.మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం మారుతి హాల్ సర్కిల్లో పార్టీ జండాను ఎగుర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,వైస్ ఛైర్మన్ హఫీజ్, స్టేట్ సివిల్ సప్లిస్ డైరెక్టర్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జె.సి.ఎస్.ఇంచార్జ్ లు చంద్రమౌళి, కిషోర్,కౌన్సిలర్లు కొండల్ రావు, లక్ష్మీప్రసన్న,గుల్జార్, ఖాదర్, కో ఆప్షన్ చంద్రమౌళి కన్వీనర్లు ప్రదీప్ రెడ్డి, శ్రీరామ్, వీణా,నాయకులు పద్మనాభరెడ్డి, రవి,సోఫాల వీరా, బాల అశ్వత్థారెడ్డి, గంగిరెడ్డి,నాగరాజు,మెకానిక్‌శేఖర్,డేనియల్ బాబు, కిట్ల,అంకాలమ్మ దేవస్థాన చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, సంపత్, రాజేష్, రసూల్, ఓబులేష్,శివ,శ్రీరాములు, కమిషనర్‌నరసింహారెడ్డి,సచివాలయసిబ్బంది, వాలంటీర్లు,గృహసారదులు,ప్రజలుపాల్గొన్నారు.

# అనాధ శవానికి హిందూ సాంప్రదాయంగా అంతక్రియలు

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్


అనాధ శవానికి అంతక్రియను నిర్వహిస్తున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అనాధ శవానికి సాంప్రదాయబద్ధంగా అంతక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారుజమ్మలమడుగు మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లె గ్రామంలో ఉండే రావుల పల్లె లక్ష్మయ్య ( 71 సంవత్సరాలు) అనే వృద్ధుడు అనారోగ్యం చేత చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో గ్రామస్తులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించారు. వారు వెంటనే స్పందించి గురువారం ఉదయం 09:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూసంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించినఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సభ్యులు శ్రీకాంత్ , కె.సుమన్ బాబు, సుబహన్, సురేష్, శ్రీరామ్ మరియు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మీ ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణరావు మాట్లాడుతూమా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన వారు ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 8297253484 సంప్రదించ వలసిందిగా కోరారు.

# వివాహ వేడుకలలో వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల కదిరి రోడ్డు సమీపాన ఉన్నటువంటి విజయ్ గార్డెన్‌లో మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి సమీప బంధువు ఆర్టీసీ రాజా కుమారుడి వివాహ వేడుక కు పులివెందుల మునిసిపల్ ఇంచార్జీ శ్రీ వైఎస్ మనోహర్ రెడ్డి ,స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ముఖ్య అతిథులుగా హాజరై వధువరులను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్య క్రమం లో మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి ,కౌన్సిలర్ విజయ్ నాయుడు, సుంకర రవి కుమార్ దాసరి నాగార్జున, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బాకరాపురం నందు జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా సిమెంట్ రోడ్డు పనులను గురువారంమునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి తో కలిసి పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.ప్రతి రోజు నీటి సరఫరా పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిఅజయ్ కుమార్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





పోరుమామిళ్ల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా పోలీస్ రామయ్య ను ఎన్నుకోవడం జరిగిందికడప జిల్లా పోరుమామిళ్ల మరియు బి కోడూరు మండల పరిధిలోని మత్స్య శాఖ ఆధ్వర్యంలోని చెరువులకు సంబంధించి పోరుమామిళ్ల మత్స్య సహకార సంఘం అధ్యక్ష , ఉపాధ్యక్ష , పాలకవర్గ సభ్యుల ఎన్నిక గురువారం జరిగినవిఈ సందర్భంగా పోలీసు రామయ్య మాట్లాడుతూ సంఘంలోని సభ్యులందరికీ సమన్యాయం జరిగేలాగా మరియుప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్ని అందేలా చూస్తామన్నారు అధ్యక్షుడిగా ఎన్నికైన పోలీస్ రామయ్య మత్స సహకార సభ్యులందరూ ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోరమామిళ్ల మండల ఉపాధ్యక్షులు సీఎం భాష ఎంపీటీసీ ఇసాక్ మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఓ సవరించండి

## ఎమ్మెల్యే మేడాకు జర్నలిస్టుల వినతి



**సుండుపల్లె మేజర్ న్యూస్:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ఈ నెల నవంబర్ 3 న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వచ్చిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 395 లో మార్పులు, సవరణలు చేయాలని కోరుతూ ఏపియు డబ్ల్యూజే రాష్ట్ర,జిల్లా శాఖ ఆదేశాల మేరకు గురువారం రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డికి ఏపియుడబ్ల్యూజే యూనియన్ నాయకులు పల్లం చందు (విశాలాంధ్ర), తిరుపాల్ నాయక్ (ఆంధ్ర జ్యోతి), సుబ్బరామ (ప్రజాశక్తి),రమేష్ ఆచారి (సూర్య) బండి రామాంజులు నారాయణ రాజు (సాయంకాలం) అరుణ్ కుమార్ (ఆర్ బి ఎన్) సాంబ(సూర్య) సలీం (నేను సైతం) రెడ్డి శేఖర (న్యాయం )తదితరులు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు.జర్నలిస్టులకుఇళ్లస్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకో వడాన్ని స్వాగతిస్తున్నా మని అయితే ప్రభుత్వం విడుదల చేసిన జిఓ తమను నిరాశపర్చిందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు ఈ జిఓ నిరాశ పరిచింది.అందులో ప్రకటించిన నియమ నిబంధనల కారణంగా చాలా మంది జర్నలిస్టులు అనర్హులుగా మిగిలిపోతారని తెలి పారు.2019 జిఓ ప్రకారం కాంప్లిమెంటేషన్ చేశారు. దీంతో ఎవరికి వస్తాయో,ఎవరికి రావో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. జర్నలిస్టులలో కొందరికి మాత్రమే అవకాశం ఇస్తూ ఎక్కువ మందికి ఇళ్ల స్థలాన్ని నియమ నిబంధనలను సవరించాలని కోరారు.జర్నలిస్టులు అందరికీ ఇళ్లు ఇస్తామన్న మీ ఎన్నికల వాగ్దానం సంపూర్ణంగా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి జర్నలిస్టులు అందరికి న్యాయం చేయాలని జర్నలిస్టులు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ పాలసీ అయినప్పటికీ తన వంతు బాధ్యతగా తప్పకుండా జర్నలిస్టులకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# రాయలసీమకు న్యాయమైన వాటా కల్పించాలి

## రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక ధర్నా



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** మద్రాసు రాష్ట్రంలో ఉన్న రాయలసీమ ఆంధ్ర ప్రాంతంలో కలిసి రాష్ట్రంగా ఏర్పడడానికి పునాది అయిన శ్రీ బాగ్ ఒప్పందం ఏర్పడి నేటికి 86 సంవత్సరాలు గడిచిన అమలకు నోచుకోలేదని ఒప్పందం ప్రకారం రాయలసీమకును న్యాయం జరగాలని ప్రజా సంఘాల సమన్వయ వేదిక డిమాండ్ చేసింది. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద రాయలసీమ విద్యావంతుల వేదిక ,ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు .ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక రాష్ట్ర కో కన్వీనర్ మహమూద్ మాట్లాడుతూ తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర విభజన చట్ట ప్రకారం రాయలసీమకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు .కృష్ణాజిల్లాలో రాయల సీమకు న్యాయమైన నీటి వాటా దక్కపోవడమే కాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతున్నద న్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కృష్ణా జలాల పునః పంపిణీ చట్టంతో రాయలసీమ ఎడారి కాబోతుందన్నారు. కేంద్రం ఇచ్చిన ఉక్కు ఫ్యాక్టరీ హామీని గాలికి వదిలేసిందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం శిలాఫలకాలు వేసి ప్రజలు మభ్యపెడుతుందన్నారు .ఇప్పటికైనా రాయలసీమ వాసులు మేలుకోకుంటే రాబోవు రోజుల్లో తెలుగంగ గండికోట గాలేరు నగరిప్రాజెక్టులకునీళ్లురాని పరిస్థితి ఏర్పడుతుంద న్నారు .ఇప్పటికైనా రాయలసీమ కరువునివారణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు.మూడు రాజధానులు మూలకు చేరాయని రాయలసీమకు న్యాయ రాజధాని హామీ కూడా ఒట్టిదైన దన్నారు. వరలక్ష్మి ప్రగతి శీలకార్మిక సంఘం జిల్లా కన్వీనర్ నాగేంద్ర,సృజన సామాజిక వేదిక శీను రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ లక్ష్మీదేవి, ఆర్వీఎస్ కన్వీనర్ హరిత, జె బి వి ఉపాధ్యక్షుడు తవ్వా సురేష్, సి ఎం ఎస్ కన్వీనర్ పద్మ , ఇస్మాయిల్ భాష చైతన్య ఆటో యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణ ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

## - 130 కోట్ల నిధులు ఖర్చు చేయడానికి పేదలు దళితులు అర్హులు కాదా - స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా...

## - పట్టణ ప్రజలకు మౌలిక సౌకర్యాలు, స్మశాన వాటికలు కల్పించలేని పాలకవర్గం పాలించడం సిగ్గుచేటు



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కరించాలని వివిధ వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను గతం వారం రోజులుగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పరిశీలించి వచ్చిన సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ అధికార పార్టీ ఎంతో ఆర్భాటంగా 130 కోట్ల నిధులు కేటాయించినట్లు అభివృద్ధి అంతా అద్భుతంగా జరిగేటట్లు ప్రకటనలు గుప్పించారే తప్ప చేసిందేమీ లేదన్నారు బద్వేల్ పట్టణంలో దాదాపు 16 దళిత గిరిజన ప్రాంతాలు ఉన్నప్పటికీ కనీసం నడవడానికి రోడ్డు కూడా లేక అదేవిధంగా మనిషి చనిపోతే కూర్చోవడానికి స్మశానం కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు శీలం వారి పల్లి రూపరాంపేట దళితవాడలో రోడ్డు స్మశాన సమస్య ఉందని భగత్ సింగ్ నగర్ ఏర్పడి పది సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కనీసం మానవతా దృక్పథంతో కూడా మంచినీళ్లు రోడ్లు కరెంటు ఇవ్వకపోవడం చూస్తుంటే రానున్న ఎన్నికలలో మా కాలనీ ప్రజల ఓట్లు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు రేపు ఏ ముఖం పెట్టుకుని పేదలు దళితుల వద్దకు వచ్చి ఓటు అడుగుతారని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా తక్షణము అక్కడ నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు సుందరయ్య కాలనీ స్మశాన సమస్య రోడ్డు డ్రైనేజీ అధికంగా ఉందని 130కోట్ల నిధులు దోచుకుని దాచుకోవడానికి ఉపయోగించే తప్ప మరొకటి కాదని ఇప్పటికి సగం నిధులు కూడా ఖర్చు చేయకపోవడంతో పూర్తిస్థాయి రోడ్లు మౌలిక సౌకర్యాలు లేవన్నారు ఎన్నికలు రాబోతున్న తరుణంలో వచ్చిన డబ్బులు ఖర్చు అవుతుందో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారని ఒకవైపు లక్షల రూపాయలు రాబడుతున్నప్పటికీ కనీసం ఆడుకోవడానికి ఒక చిల్డ్రన్ పార్కు గాని వాకింగ్ ట్రాక్ లేదన్నారు ప్రధానంగా మున్సిపాలిటీ పాలకవర్గం కమిషనర్ దళిత గిరిజన వాడలు తిరగాలని అప్పుడే నిజంగా సమస్యలు అర్థమవుతా యని పది రోజుల కాలంలో ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మళ్లీ మున్సిపల్ కార్యాల యం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించినారని త్వరలో సమస్య పరిష్కారం చేస్తారని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణకార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ కార్యవర్గ సభ్యులు జి ఎల్ నరసింహ పివి రమణ, పెంచలయ్య నాగేష్ పట్టణ నాయకులు మునిరత్నం నాగసుబ్బయ్య సుబ్బారెడ్డి సుబ్బరాయుడు చిన్నయ్య సలోమి ఓబులమ్మ చిన్నబి తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** యదు వంశవృక్షం కువైట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలో నీ వికాస్ విహార్ దివ్యాం గుల స్కూల్ నందు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిటీ అండ్ డెవలప్మెంట్ యాదవ్ ఆర్గనైజేషన్ స్టేట్ మహిళా అధ్యక్షురాలు అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి యాదవ్ మాట్లాడుతూ కువైట్ లో ఉన్న యాదవ్ సహోదరులు బ్రతుకుతెరువు కోసం కువైట్ వెళ్లి వాళ్ళ కష్టంలో కొంత భాగాన్ని యదువంశవృక్షం ద్వారా కులమతా లకతీతంగా సహాయం అందిస్తున్నారు ఇది చాలా గొప్ప విషయం అని కొనియాడారు ఇందులో నూతేటి అహల్య యాదవ్ పాల్గొన్నారు

# ప్రొద్దుటూరు బ్యాంక్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ వద్ద నిరసన




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** జాతీయ బ్యాంకులలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసుకురావడం సరికాదని ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ గంగా సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిన్నరోడ్డు లోని కెనరా బ్యాంక్ వద్ద ఏఐబిఈఏ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసికుని రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. యూనియన్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, యూనియన్ వుంటే టైం మేనేజ్మెంట్, హక్కులు, జీతాల పెంపు, లీవ్ సాంక్షన్ తదితర అంశాలపై సాధనకు పోరాడతామని , యూనియన్ రూపుమాపే చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్య అర్హత లేని వారిని బ్యాంక్ లోకి ఉద్యోగాల ద్వారా ప్రవేశం కల్పించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సుభాన్, గౌతమ్, ప్రవీణ్, కిరణ్ కుమార్, ప్రభాకర్, హరి, సుజిత, బ్యాంక్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో కొండచిలువ కలకలం

## - భయాందోళనకు గురైన విధ్యార్థులు

## - అటవీశాఖ చొరవతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో కొండచిలువ కలకలం సృష్టించింది. గురువారం ట్రిపుల్ ఐటిలోని బాలుర వసతి గృహం-2 లో భారీ కొండచిలువ కనిపించడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న డైరెక్టర్ సంధ్యారాణి అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న అటవీశాఖ డిప్యూటీ రేంజ్అధికారిడి.గుర్రప్పతో పాటు సిబ్బంది కొండచిలువను చాకచక్యంగా గోనెసంచిలో బంధించి అటవీప్రాంతంలో వదిలేశారు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ అధికారులు మధు, శివమోహన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

